విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 22, మార్చి 2023

బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం

విశాలాంధ్ర-కూడేరు: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జె మల్లికార్జున అన్నారు. సోమవారం ఆయన కూడేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూగత నాలుగు బడ్జెట్లో కూడా అన్యాయం జరిగిందని ఈసారైనా బడ్జెట్లో న్యాయం జరుగుతాది అనుకుంటే. ఇది కూడా తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ ఎస్టీలకు ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు. ఇతర పథకాలకు ఎస్సీ.ఎస్టీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి రూ.9 లక్షల చెక్కులను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి మంగళవారం ఉరవకొండ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాటాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అనేక పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందన్నారు.అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్ చోరీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో వ్యవసాయ మోటారుకు ఉన్న విలువైన కేబుల్ వైరును గుర్తు తెలియని దుండగులు అపహరించుకొని పోయిన్నట్లు బాధిత రైతు ఈరప్ప తెలిపారు. శ్రీధరఘట్ట గ్రామ శివారులోని వ్యవసాయ మోటార్లుకు ఉన్న 70 మీటర్ల కేబుల్ వైరు దాదాపు రూ. 8 వేలు విలువ ఉంటుందని బాధితుడు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు కేబుల్ వైరును కట్చేసి చోరీ చేసుకొని వెళ్లారని తెలిపారు. గతంలో కూడా ఇదే పోలంలో కేబుల్ వైరు చోరీకి గురైన్నట్లు బాధితుడు తెలిపారు. ఈ విషయంపై బొమ్మనహాళ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు బాధిత రైతు ఈరప్ప తెలిపారు.

తాగునీటి బోర్లు ఏర్పాటు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని హావలిగి గ్రామంలో గ్రామస్తుల కు వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఇబ్బంది లేకుండా ముందస్తు గా బోర్లు వేయించారు. మండల జేసి ఎస్ కన్వీనర్ భరత్ రెడ్డి, సర్పంచ్ గీతమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధులు ద్వారా గ్రామంలో వెటర్నరీ ఆసుపత్రి వద్ద ఒకటి. మరొకటి ఎస్సీ కాలనీ ఆర్డిటి పాఠశాల వద్దవేయండి జరిగింది అని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు. గ్రామ ఎంపిటీసిలు రాజశేఖర్ రాజమ్మ, రఘురాం, యల్లప్ప, మడకశిర తదితరులు పాల్గొన్నారు.

విద్య హక్కు చట్టం కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-తాడిపత్రి: ఫైట్ ఫర్ కాన్స్టిట్యూషనల్ రైట్స్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యా హక్కు చట్టం 2009 ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు 25 శాతం ఫ్రీ సీట్లు కల్పించాలని ఉద్దేశంతో అవగాహన కరపత్రాన్ని అనంతపురం జిల్లా డీఈవో సాయి రామ్ ఫైట్ ఫర్ కాన్స్టిట్యూషనల్ రైట్స్ వ్యవ స్థాపక అధ్యక్షులు బందారు రాం పుల్లయ్య ది జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ నాగేంద్ర యాదవ్ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులు ఒకటవ తరగతి అడ్మిషన్ పొందుటకు 2023-24 విద్యా సంవత్సరానికి ఏప్రిల్ 11వ తేదీ లోపు ఆన్లైన్ విద్యాశాఖ వెబ్సైట్ హెచ్టిటిపి:// డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సిఎస్ఈ.ఏపీ. జిఓవి. ఇన్ అప్లై చేయాల న్నారు. నేడు 2009 విద్య హక్కు చట్టం ద్వారా 25 శాతం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో సీట్లను పూర్తి చేసిన తర్వాతనే మేనేజ్మెంట్ స్థాయిలో మిగిలిన 75% ఫీల్ చేసుకోవాలన్నారు. కావున ప్రతి విద్యార్థి ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కౌలు రైతులకు నష్టపరిహారం అందించాల్సిందే

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా మొన్న 18వ తేదీ కురిసిన గాలి వాన వడగళ్ల బీభత్సానికి రైతులు పెట్టినపంటలుధ్వంశమైపూర్తిగా నష్టపోయారని రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఐ ,రైతు సంఘం ,తేదేపా ,ఆధ్వర్యంలో మంగళవారం మండలవ్యవసాయాధికారి కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి. నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి రాము, సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ రంగ రాయల చెరువు ఆయకట్టు కింద మొత్తం కౌలు రైతులే ఉన్నారని, కౌలు రైతులకు నష్టపరిహారం అందించకుండా అనర్హులను నష్టపరిహారం జాబితాలో చేర్చారని, అర్హులైన లబ్దిదారులకు నష్టపరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మధు యాదవ్, రాము, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, మండల సహాయ కార్యదర్శిఓబుళపతి, సిపిఐ నాయకులు ఓబిరెడ్డి, లక్ష్మీ రంగయ్య, శ్రీనివాసులు, స్వరనాగప్ప, తెదేపా నాయకులు వెంకటేష్, సత్యనారాయణ, అంకన్న, రైతులు కంబగిరి లక్ష్మన్న, నాగముని, జయరామిరెడ్డి, సూరి, గంపయ్య, రామాంజనేయులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకులు ప్రారంభం

విశాలాంధ్ర-ఉరవకొండ పట్టణంలో 10 వ వార్డు, ఇందిరానగర్ లో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 15 ఆర్థిక సంఘం నుంచి రూ.4 లక్షల నిధుల వ్యయంతో ఏర్పాటు చేసిన బోర్వెల్ సిస్టమ్ వాటర్ ట్యాంకులను మంగళవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోట్లది రూపాయలతో అనేక పనులు చేపట్టామని ఆయన తెలిపారు. వీటిలో 2.80 కోట్లతో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి ఉచిత కుళాయిలు ఇస్తున్నామన్నారు. పంచాయితీ నిధులతో ఆయా వార్డుల్లో ఇప్పటి వరకు దాదాపు కోటి రూపాయలు ఖర్చు చేసి 80 బోర్వెల్ సిస్టం వాటర్ ట్యాంకులు ఏర్పాటు పూర్తి చేశామని చెప్పారు.ముఖ్యంగా త్రాగునీటి సమస్య పూర్తి స్థాయిలో తీర్చేందుకు ఉదిరిపికొండ నుంచి పైపులైన్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని పలువురు వక్తలు తెలిపారు. రాప్తాడు జెడ్పీహెచ్ఎస్ లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మంగళవారం రాగిజావ పంపిణీని ప్రారంభించారు. విద్యతోపాటు మంచి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగా సీఎం జగన్ వారానికి మూడు రోజులు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థిని విద్యార్థులకు రాగి జావను పంపిణీని చేపట్టారన్నారు. వైస్ ఎంపీపీ, హెచ్ఎం నరసింహులు, సర్పంచ్ సాకే తిరుపాలు, పీడీ కేశవమూర్తి, ఉపాధ్యా యు లు నల్లప్ప, సుధారాణి, ప్రమీల, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

.రాప్తాడు: విద్యార్థుల్లో పోషక విలువలు పెంచేందుకే ప్రభుత్వం రాగిజావ పంపిణీకి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి తెలిపారు. మంగళవారం రాప్తాడు మండలంలోని గంగలకుంట గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న గోరుముద్దలో కొత్త పథకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీడీఓ సాల్మన్, వైసీపీ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ సాల్మన్ రాజ్, ఎంఈఓ మల్లికార్జున, నాయకులు, పాల్గొన్నారు.

బొమ్మనహాల్: జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారంలో భాగంగా మంగళవారం బొమ్మనహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావను అందజేశారు. పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని కాపాడడానికి ఐరన్ క్యాల్షియం వంటి పోషకాలు అందించి వారిలో రక్తహీనత పోషకాల లోపాన్ని నివారించేందుకు బెల్లం తో కూడిన రాగి జావాను విద్యార్థులకు అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షనీయమని ఉరవకొండ మండలం రేణి మాకులపల్లి గ్రామ సర్పంచ్ బోయ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రాగి జావా అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మంగళవారం రాయదుర్గం పట్టణంలోని రాధాకృష్ణ మున్సిపల్ హై స్కూల్ నందు ప్రభుత్వ విప్పు, రాయదుర్గం శాసనసభ్యులు, మున్సిపల్ చైర్పర్సన్ పొరలు శిల్ప, తహసిల్దార్ మారుతి, మున్సిపల్ కమిషనర్ వి దివాకర్ రెడ్డి విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు : మండల వ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఎంపిపి పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేటి నుండి ప్రారంభించిన బడి పిల్లలకు ఉదయం పూట రాగి జావా అందించే కార్యక్రమాన్ని పలు ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ కరణం పుష్పావతి భీంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, బ్యాలారాణి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. విడపనకల్లు వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి, వివిధ గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వైకాపా నాయకులు ఉమాశంకర్, పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: మండలంలోని గోడిసిలపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం నుండి పౌష్టికాహారం మెను లో రాగి జావాను స్కూలు ప్రధానోపాధ్యాయురాలు మరియు గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి, (జేసిఎస్) మండల సచివాలయల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ బోయ వన్నూరస్వామి, ఉపాధ్యాయ ఉపాధ్యయనీలు, మధ్యాహ్న భోజన సిబ్బంది చంద్రకళ, జ్ఞానమూర్తి, వైస్సార్సీపీ శ్రేణులు దేవరాజు, మల్లికార్జున ప్రారంబించారు.

కనేకల్లు: కనేకల్ మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయితీ యెర్రగుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సురేష్ అధ్వర్యంలో జగనన్న గోరుముద్దలో మరోపోషకాహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు సర్పంచ్ వన్నూరమ్మ గవిజయ, జయపాల్హాజరయ్యారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతు

జగనన్న గోరుముద్దలో బాగంగా ఇప్పటికే 15 వెరైటీలు ,5 రోజులపాటు గుడ్డు, 3 రోజుల పాటు చిక్కీ,ఇకపై 3 రోజులు రాగి జావ కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మన అనంతపురం జిల్లాలో 1698 పాఠశాలలో 2,07550 మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నారని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ భీమిరెడ్డి గారు, వంద్రప్ప,రామిరెడ్డి పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో జగన్ అన్న గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు , ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్ చేతుల మీదగా రాగిజావా పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు , ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాశప్ప,స్కూల్ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి,ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డు మర్రి రామమోహన్, వార్డ్ మెంబెర్స్ బాలపెద్దయ్య, తిరుపతి, రామచంద్ర, బాల గంగయ్య, శివ పాఠశాల ఉపాధ్యాయని , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

అక్క చెల్లెమ్మలకు మూడో విడత ఆసరా

విశాలాంధ్ర-కనేకల్లు: కనేకల్ మండలం ఏపిఎం గోవిందప్ప, ఎంపీడీవోకు వైఎస్ఆర్ మూడో విడత ఆసరా సంబంధించిన సర్క్యులర్ ఇచ్చుట గురించి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవరత్నలులో భాగంగా వై ఎస్ ఆర్ ఆసరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇప్పటివరకు రెండు విడతలు పూర్తి చేసుకుని ప్రస్తుతము మూడో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం 25వ తారీకు నాడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి లాంచింగ్ చేయడం జరుగుతుంది. అంతకుముందుగ గ్రామాల వారీగా చిన్న సంఘాలు సభ్యులు గ్రామైక్య సంఘలు వారిగా బజర్ -1,బజర్ 2 కార్యక్రమము చేయవలసి ఉన్నది. ఈ మూడు బజర్ లో పూర్తిచేసుకుని ప్రస్తుతం మండల్ లెవెల్ లో రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి మెగా చెక్కను సభ్యులకు అందజేయడం జరుగుతుంది. ఈ మూడో విడత లో 927 సంఘాలకు పదివేల మంది సభ్యులకు గాను 57,73,2284రూపాయలు విడుదల అయినది. ఈ మండల స్థాయి కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీనివాసులు, మోడల్ అధికారిగా నియమించబడినారు. ఈ కార్యక్రమంలో ఏసి, ఏపీఎం మరియు సీసీలు, ఆన్ మేటర్ అందరూ పాల్గొని సమావేశంలో జయప్రదం చేయవలసింది ఉంటుంది. కావున దానికి సంబంధించిన ఎంపీడీవో కార్యక్రమాన్ని నడిపించుటకు కనేకల్ ఏపీఎం గోవిందప్ప ఈ సర్క్యులర్ ఇవ్వడం అయినది

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థికసాయం...

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని అభయ విద్యానిధి సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ సత్రసాల వసుంధర దేవి, అధ్యక్షురాలు దేవరశెట్టి మాధవిలత , కార్యదర్శి వరలక్ష్మి, కోశాధికారి అనురాధ మాట్లాడుతూ సప్తగిరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్, బెంగళూరులో ఈరయ్యఅమృత అనే విద్యార్థిని ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతోందన్నారు. రెండవ సంవత్సరం ఫీజు చెల్లించలేక వారు పెంచుకుంటున్న పాడి పశువులను అమ్మి కొంత చెల్లించగా ఇంకా రూ.97,000లు తక్కువ కావడంతో అభయ విద్యానిధి సొసైటీ సభ్యులను సంప్రదించారన్నారు. దీంతో అమృత ఆర్థిక స్థితిని అలాగే ఆమె చదుతున్న ఇన్స్టిట్యూట్ సిబ్బంది ద్వారా పూర్తి వివరాలు సేకరించామన్నారు. ఫీజు చెల్లించకపోతే ఆమె చదువు ఆగిపోతుందని తెలుసుకుని వెంటనే రూ.97,000 లు చెల్లించామన్నారు..2013నుంచి తమ సొసైటీ ద్వారా ఇప్పటివరకు 112 మంది విద్యార్థునులకు అవసరమైన కాలేజీ ఫీజులను చెల్లించామన్నారు. ఆడపిల్లల చదువు కోసం ఆర్థిక సహాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటామన్నారు. సహాయం కావాల్సినవారు ప్రెసిడెంట్ మాధవి లత సెల్ నంబర్ : 9848866713 ని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభయ విద్యానిధి సెక్రటరీ జిఎన్ వరలక్ష్మి ,ట్రెజరర్ అనురాధ గుప్తా ,జాయింట్ సెక్రెటరీ రాజ్యలక్ష్మి, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ పత్తి హిమబిందు, సభ్యులు శాంతా రాజ్, సుకన్య ,జయలక్ష్మి, శారద,సుధా, విజయ, మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ త్రిశలా భంసాలి,హరిహరనాథ్ పాల్గొన్నారు.

శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానము

కసాపురము (గ్రా), గుంతకల్లు (మం), అనంతపురము (జిల్లా)

శ్రీ శోభకృత్ నామ సంవత్సరము 2023 ఉగాది మహోత్సవములకు
తేది. 22.03.2023 నుండి తేది. 24.03.2023 వరకు

ఆహ్వానము

- కార్యక్రమ వివరములు:-

తేది. 22,03,2023
చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారము
సాయంత్రము 05:00 గం.లకు పంచాంగ శ్రవణము తదుపరి సాయంత్రము గం., 6:30 ని.లకు శ్రీ సీతారామ లక్ష్మణ సహితశ్రీ ఆంజనేయ స్వామి వార్లను "గరుడ వాహనముపై "గ్రామోత్సవము" రాత్రి 08:00 గం.ల నుండి "సాంస్కృతిక కార్యక్రమములు" నిర్వహించబడును.

తేది. 23.03.2023
చైత్ర శుద్ధ విదియ గురువారము
సాయంత్రము 4:00 గం.ల నుండి "రథాంగ హోమము, సంప్రోక్షణ బలిహరణ. 6:00 గం.లకు విశేష పుష్పాలంకరణతో శ్రీ సీతారామ లక్ష్మణ సహిత శ్రీ ఆంజనేయస్వామి వార్ల "రథోత్సవము".
రాత్రి : 08-00 గం.లకు సాంస్కృతిక కార్యక్రమములు

తేది. 24.03.2023
చైత్ర శుద్ధ తదియ శుక్రవారము
రాత్రి గం., 07:15 ని.లకు శ్రీ కాశీ విశాలాక్షీ సహిత విశ్వేశ్వర స్వామి వార్ల దేవాలయము వద్ద శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిచే "లంకాదహనోత్సవము" (బాణసంచా వేడుక) అర్చన, వేదగోష్టి, తీర్థ ప్రసాద వినియోగము.

తేది. 30.03.2023
చైత్ర శుద్ధ నవమి గురువారము
ఉదయం గం.9:35 ని.లకు శ్రీ సీతారామచంద్రా స్వామి వార్ల తిరుకళ్యాణ మహోత్సవము
సాయంత్రం గం, 5:30 ని॥లకు శ్రీ సీతారామ లక్ష్మణ సహిత శ్రీ ఆంజనేయ స్వామి వార్లను గజవాహనంపై గ్రామోత్సవము

పై కార్యక్రమములందు భక్తాదులు విశేషముగా పాల్గొని శ్రీ స్వామి వార్ల కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది

వ్యవస్థాపక కుటుంబసభ్యులు

డి. వెంకటేశ్వర రెడ్డి
ఉపకమిషనరు, కార్యనిర్వహణాధికారి

మానవత్వం చాటుకున్న పోలీసులు

విశాలాంధ్ర-శింగనమల: గత నెలలోవిద్యుత్ షాక్ తో మృతి చెందిన శింగనమల గ్రామానికి చెందినచాకలి మోహన్ అనే యువకుడి భార్యా పిల్లలకు రూ. 20వేల రూపాయలనగదు ను సిఐ అస్రార్ భాష, ఎస్సై శ్రీనివాసులు సిబ్బందితో కలిసి మంగళవారం ఆ కుటుంబానికిసాయం అందించారు. గ్రామానికి చెందిన చాకలి మోహన్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. అయితే చనిపోయిన మోహన్ కు భార్య, పిల్లలు ఉన్నారు. వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న శింగనమల సి.ఐ అష్రార్ భాషా, ఎస్.ఐ .శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది విద్యుత్ షాక్ తో మరణించిన మోహన్ తాను బ్రతికున్నప్పుడు సమాజం పట్ల, పోలీసు వ్యవస్థ పట్ల అతను చూపిన చొరవను గుర్తించి సి.ఐ అష్రార్ భాషా అధ్వర్యంలో ఎస్.ఐ .శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది అందరూ కలిసి మానవతా దృక్పథంతో వ్యక్తిగతంగా నగదు జమ చేసి సి.ఐ అస్రా ర్ బాష చేతుల మీదుగా మొత్తం 20వేల రూపాయలు మరణించిన మోహన్ భార్య మరియు పిల్లలకు అందజేశారు.

బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీలకు నిధులు కేటాయించడంలో అన్యాయం

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు బడ్జెట్ లాగానే ఈ సంవత్సరం కూడా ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం చేసిందని జిల్లా దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి జే మల్లికార్జున పేర్కొన్నారు మంగళవారం ఉరవకొండ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 16.4% ఎస్సీలు 5.3% ఎస్టీలు ఉన్నప్పటికీ జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరగలేదన్నారు ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోతలు విధించుకుంటూ పోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు 2019 నుంచి 2022 వరకు ఎస్సీ ఉప ప్రణాళిక నిధులు కేటాయింపులలో ఎస్సీలకు రూ, 16, వేలు కోట్లు, ఎస్టీ నిధులు కేటాయింపులలో రూ,4 వేలు కోట్లు కోత విధించారని పేర్కొన్నారు. కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయడంలో అలసత్వం వహించారని పేర్కొన్నారు. కాంపోనెంట్ నిధులను ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధికి ఉపయోగించాలని చట్టం చెపుతున్న రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పథకాలకు దారి మళ్ళించి ఎస్సీ, ఎస్టీలను మరింత మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ కు సంక్షేమ పథకాలు,రుణాలు రాయితులు లేని రాష్ట్ర బడ్జెట్ నిస్సారమైందని పేర్కొన్నారు ఎస్సీ కార్పోరేషన్కు కేటాయించిన రూ.8,384 కోట్లు సబ్సిడీ రుణాలు, వడ్డీ రాయితులు ఇతర స్వయం ఉపాధి కోసం ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు.

మహారాజశ్రీ తాడిపత్రి
జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S NO: 91/2022

Between:
గన్నె,రంగనాథం,
వయస్సు 60 సం॥రాలు,
S/o Late గన్నె, రంగయ్య,
R/o కోడుమూర్తి (గ్రామము),
యల్లనూరు (మండలము)
అనంతపురము (జిల్లా) ...వాది

v/s

కుమ్మెత,జయరామిరెడ్డి,
మరియు 27 మంది ఇతరులు,
1) వల్లపు లక్ష్మీదేవి (D20) వయస్సు W/o వల్లపు బాలుడు వయస్సు 61 సంవత్సరాలు, డోర్ నెంబరు 15-714-2, 15వ వార్డు, భగత్ సింగ్ నగర్, తాడిపత్రి టౌన్: అనంతపురము (జిల్లా)
2) సరోజే రవి ప్రసాద్ (D26) వయస్సు 53 సంవత్సరాలు, S/o.ఎస్. రామచంద్రరావు డోర్ నెంబరు 6/274, గాజుల పాలెం,తాడిపత్రి టౌన్, అనంతపురము (జిల్లా)
...ప్రతి వాదులు

20వ, 26వ ప్రతివాదులకు సమన్లు

వాది అయిన గన్నె. రంగనాథం గారు ప్రతి వాదులైన కుమ్మెత, జయరామిరెడ్డి మరియు 27 మంది ఇతరులు ,ప్రతీవాదులైన మీ పైన తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు **O.S NO: 91/2022** దావ దాఖలు చేసుకొని ఉన్నారు. పై దావలో 20వ, 26వ ప్రతివాదులు అయిన మెమ్మల్ని 1) వల్లపు లక్ష్మీదేవి 2) సరోజే రవి ప్రసాద్,లను చేర్చి యున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను, మీరు తిరస్కరించుచున్నారు. కావున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తము తేది.29-03-2023. ఉదయము 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్నయెడల మీరు గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షము నందు తీర్మాణము చేయబడును..

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

దగ్గు శివయ్య,
కేద్రి. వెంకటరమణ
యర్రవాండ్ల శివరాజు,
వాది పరం న్యాయవాదులు,
తాడిపత్రి.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 22, మార్చి 2023

రైతులకు, మహిళా సంఘాలకు విరివిగా రుణాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-గోరంట్ల: రైతులకు పంట రుణాలు, మహిళా సంఘాలకు సబ్సిడీ రుణాలను వినివిగా ఇవ్వాలని సహకార సంఘాల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ లిఖిత పేర్కొన్నారు. మంగళవారం గోరంట్ల ఏడిసిసి బ్యాంక్ బ్రాంచ్ ను ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. అలాగే రైతులు త్వరితగతిన పంట రుణాల రెన్యువల్ చేసుకోవాలని, ఎన్ పి ఏ తగ్గించాలన్నారు, అలాగే వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలలో కూడా అన్ని రకాల రుణాలు ఇవ్వడం జరుగుతోందని, గోల్డ్ లోన్, హౌసింగ్ లోన్లు, వాహన రుణాలు తక్కువ వడ్డీకే ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బంది ఆమెకు ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ చంద్రశేఖర్, సూపర్వైజర్ నరసింహులు, బ్యాంకు సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

నారా లోకేష్ కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-నల్లమాడ: టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మంత్రి పల్లె రఘునాథరెడ్డి ,టిడిపి పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కదిరి నుంచి పాదయాత్రలో పాల్గొన్న నారా లోకేష్ కు పూలమాళమాలలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పల్లెతోపాటు నాయకులు సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, శివశంకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమడగూరు: పుట్టపర్తి నియోజకవర్గం లో నారా లోకేష్ యువగళం పాదయాత్ర జరుగుతున్న సందర్భంగా మంగళవారం మేము సైతం అంటూ మద్దతుగా పాల్గొన్న సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆమడగూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి తో పాటు మండలం నుండి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రలో పాదము కలిపి నారా లోకేష్ తో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, జరుగుతున్న పరిణామాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-కదిరి: కదిరి చైల్డ్ ఫండ్ సంస్థ ద్వారా 20మంది పేద విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు ఆర్డీఓ రాఘవేంద్ర, మున్సిపల్ కమీషనర్ శ్రీ హరిబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.కదిరి ప్రాంతంలో చైల్ ఫండ్ సంస్థ పనిస్తున్న గ్రామాల్లో చదువుకొంటున్న నిరుపేద విద్యార్థులను గుర్తించి సహాయం చేశామని చైల్డ్ ఫండ్ సమస్త కోఆర్డినేటర్ సుమతి, లక్ష్మణ్ మూర్తి, అరవింద్, పీల్డ్ ఆఫీసర్ సునీల్ బాబు, చైల్డ్ సంస్థకు సహకరించాలని పిల్లలను చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై శ్రీనివాసులు అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అధికారుల అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా దేమకేతేపల్లి పరిసర ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసాము, మండల వ్యాప్తంగా ట్రాక్టర్ల ద్వారా అధికారుల అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే అట్టివారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా నారా దేవాన్ష్ జన్మదినం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుమారుడు నారా దేవన్ష్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం నాడు టిడిపి నాయకులు కార్యకర్తలు నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల పాత అన్నా క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేధావులు పట్టభద్రుడు గురువులు అందరూ కలిసి తని తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా టిడిపి ప్రభుత్వం ఘనవిజయం తప్పక సాధిస్తుందని వారు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్సిపి పరిపాలనపై విసుగు చెందడం జరిగిందని, చంద్రబాబు పాలనే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి పురుషోత్తం గౌడ్, గొట్లురు అనిల్, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంబటి సనత్, బోయ రవిచంద్ర తో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత.. కేసు నమోదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాబడిన రహస్య సమాచార మేరకు పట్టణంలోని యాదిండి ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో అక్రమంగా కారులో 1.50 లక్షలు విలువ చేసే కర్ణాటక మద్యమును రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సెబ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన శ్రీనివాసులు, కరుణాకర్లు బెంగళూరు నుంచి కడపకు కర్ణాటక మద్యం తరలిస్తుండడంతో సిబ్బందితో సహా దాడి చేసి మద్యమును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

పోషణ్ పక్వాడాపై అవగాహన

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం లో మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ్ పక్వాడాపై ఐసిడియస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రెడ్డిరమణమ్మ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సూచనలిస్తూ సిడిపిఓ మాట్లాడతు ఈనెల 25వ తేది నుండి ఏప్రిల్ నెల 3వ తేది వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బాలికలు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పసుపు పచ్చని పండ్లు తినాలన్నారు అదేవిధంగా నులిపురుగుల నివారణ కోసం మాత్రలు పంపిణి చేయడం వలన కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపల్ నీలిమ . సూపర్వైజర్ జయమ్మ. అంగన్వాడి కార్యకర్తలు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు తగదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పై మాట్లాడేటప్పుడు సరైన పద్ధతిలో జాగ్రత్తగా మాట్లాడాలని బిజెపి నాయకులు చిగిచెర్ల అరవింద్ రెడ్డి, తుంపర్తి పరమేష్, గొట్లుర్ చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మాజీ ఎమ్మెల్యే సూరి వ్యక్తిగత కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ మా నాయకుడు వరదాపురం సూరి పై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్ విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. గతంలో విజయ్ కుమార్ టిడిపి అని చెప్పుకుంటూ వైసీపీకి మద్దతు ఇవ్వడం వాస్తవము కాదా అని వారు ప్రశ్నించారు. నేడు ధర్మవరం ప్రశాంతంగా ఉందని, ఇలాంటి సమయంలో మళ్లీ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. అంతేకాకుండా చదువుకునే వ్యక్తి కూడా అసభ్యకరంగా మాట్లాడడం ఏంటి అని అది సిగ్గుచేటు కాదా అని వారు ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే అధికార పార్టీ నాయకులు చేస్తున్న భూ కబ్జాల గురించి మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాప్తాటి రాము, బొడగల గిరిధర్, చిలకం సూర్యనారాయణ రెడ్డి, నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో యజమానులకు భూరక్ష

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: వైఎస్సార్ శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా చేపడుతున్న రీ సర్వేతో యజమానులకు అస్థి హక్కుపైన మరింత భద్రత ఉంటుందని కదిరి రెవెన్యూ డివిజన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ విజయ కుమారి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పంతులచెరువు, మద్దిమడుగు, నల్లచెరువు గ్రామలలో జరుగుతున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు సర్వేను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ గతంలో అస్థివిక్రయాలు కొనసాగాలంటే అనేక సమస్యలు ఎదురుకోవాలిసి వచ్చేదని, ఈ పదకం ద్వారా సర్వే కోసం లబ్దిదారులు అర్జి ఇచ్చిన ఇవ్వకపోయిన సర్వే నిర్వహణ, యాజమన్యపు హక్కు నిర్దారణ రికార్డులో నమొదుచేయునట్లు తెలిపారు.రీసర్వేకు సహకరించండి. మండల పరిధిలోని పంతులచెరువు రెవిన్యూ గ్రామంలో సర్వే నెం 79-116వరకు 144-174.వరకు.193-359 వరకు భూమిలో పట్టాదారులు తమ భూమిలో ఉన్న కంప చెట్లను తొలిగించి రి సర్వేకు సహకరించాలని తహాసీల్దార్ మధునాయక్ తెలిపారు.

లోకేష్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు

విశాలాంధ్ర-కదిరి: కదిరి నియోజకవర్గ పరిధిలోని సమస్యలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి సీపీఐ డివిజన్ కార్యదర్శి కదిరప్ప,సహాయ కార్యదర్శి,రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్రలుఆయన దృష్టికి తీసుక వెళ్లారు. ఎన్పీకుంట మండలంలో సోలార్ హాబ్ కోసం ఎన్నో సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూములను సోలార్ అభివృద్ధి కోసం ఇస్తే బాధిత రైతులకు ఇంతవరకు నష్ట పరిహారం అందలేదని తెలిపారు.వంక మద్ది, పెడబల్లి గొల్ల పల్లి,గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు వేస్తామని కంకర వేసి వదిలేయడతో పాదాచారులు ద్విచక్ర వాహన దారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. నియోజక వర్గంలోని అన్ని మండలాలకు హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని, కదిరి ప్రాంతంలొ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు.ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఉపేంద్ర మాట్లాడుతు కదిరి నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాల్లో బాల బాలికలకు కళాశాల వసతిగృహాలు ఏర్పాటు చేశారని, ఇప్పటికి అన్ని వసతి గృహాలు అద్దె భవనాలల్లో కొనసాగుతున్నాయని ఇప్పటివరకు పక్కా భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జనార్దన్, వెంటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సజావుగా వేలం పాట నిర్వహణ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం దినవారపు మార్కెట్ జంతు వలసల యొక్క బహిరంగ వేళము పాట సజావుగా నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ వేలంపాట మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల ,వైస్ చైర్మన్ లు భాగ్యలక్ష్మి, వెనుజురి నాగరాజుల ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ దినవారపు మార్కెట్, జంతు వదశాలకు, వేలం పాట దారులుగా రాఘవరెడ్డి, ఇబ్రహీం, ఖాజాముద్దీన్లు పాల్గొన్నారు అని తెలిపారు. దినవారపు మార్కెట్ గత సంవత్సరములో 30 లక్షలు సర్కారు పాట పాడగా అది 56 లక్షల 80000 కు వేలంపాట అధికంగా పాడిందన్నారు. మరి జంతువలసలకు గతంలో 20000 రూపాయలు వేలం పాట పాడగా అది 90 వేల రూపాయలు హెచ్చు పాటకు పాడటం జరిగిందన్నారు. మరి నేడు దినవారపు మార్కెట్ 35 లక్షలకు సర్కారు పాట పాడగా, అది 58 లక్షలకు హెచ్చుపాటగా ఎస్. రాఘవరెడ్డి కైవసం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా జంతువదశాల కు సర్కారు పాట 90000 పాడగా అది హెచ్చు పాటలో వి. ఇబ్రహీం ఒక లక్ష 5వేల రూపాయలకు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సుంకాలు ఏప్రిల్ 1వ తేదీ నుండి31/3/2024 వరకు మాత్రమే రుసుములు వసూలు చేసుకునే హక్కును పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ,మేనేజర్ అండ్ ఆర్ వో.. ఆనందు తదితరులు పాల్గొన్నారు.

రాగిజావ పంపిణీ ప్రారంభం

విశాలాంధ్ర-కొత్తచెరువు: తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం వర్చువల్ విధానం ద్వారా జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం అందించడంలో భాగంగా బడిపిల్లలకు ఉదయం పూట రాగిజావ అందించడాన్ని ప్రారంభించే బృహత్తర కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ఏడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ లిఖిత, ఆర్డీఓ భాగ్యరేఖ, ఇంచార్జి డిఈఓ మీనాక్షి, పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, తహసీల్దార్ రామచంద్ర, ఎంపిడిఓ సిద్ధారెడ్డి, సర్పంచ్ రాధా, జడ్పిటిసి గంగాదేవి, ఎంపిపి గాయత్రి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లాలో 2,034 పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద కార్యక్రమం అమలవుతోందని, ఈ పథకం కింద ప్రతిరోజు 1,46,744 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారన్నారు. తాహసిల్దార్ రామాంజనేయ రెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, సర్పంచ్ రాధా, ఎంపీపీ గాయత్రి, జెడ్పిటిసి గంగాదేవి, సంబంధి అధికారులు పాల్గొన్నారు.

లేపాక్షి: గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆరోగ్యంగా బలంగా దృఢంగా ఉంటూ ప్రశాంతమైన వాతావరణంలో విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్షణం అని ఎంపీడీవో నరసింహనాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మండల పరిధిలోని చోళ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుధామణి అధ్యక్షతన జగనన్న గోరుముద్ద పథకం కింద నూతనంగా రాగిజావా పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. రక్త

ఉత్పత్తి పెంచడమే కాకుండా రక్తహీనత తగ్గిస్తుందని రోగ నిరోధక శక్తి పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జడ్పిటిసి అనూష, సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న గోరు ముద్దలో బాగంగా రాగిజావా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాగి జావా తీసుకోవడం ద్వార విద్యార్థులలో పోషికాహారలోపాన్ని అదిగమించ వచ్చని అన్నారు. వైసిపి నాయకులు నాగరాజు యాదవ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రొళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాగి జావా పిల్లలకు మంచి పౌష్టికాహారామని సర్పంచ్ ప్రకాష్ తెలిపారు. మండల పరిధిలోని హెుట్టేబెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న గోరుముద్ద పథకం కింద మంజూరైన రాగి జావాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టరన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలోని రాగి జావా పథకాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాబేజ్, స్కూల్ కమిటీ చైర్మన్ గోవిందరాజు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యమును ఇవ్వడానికి గాను మంగళవారము నుండి రాగి జావా కార్యక్రమాన్ని పలు పాఠశాలలో అధికారులు, అనధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద లో భాగంగా రాగి జావా కార్యక్రమాన్ని విద్యార్థులకు ఆర్డిఓ తిప్పే నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు ఇంచార్జ్ చాంద్ బాషా, హెచ్ఎం మేరీ వర కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని సుందరయ్య నగర్ లో గల శ్రీ గణేష్ మున్సిపల్ పాఠశాలలో రాగి జావా కార్యక్రమాన్ని 29వ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ బాల్రెడ్డి, పాఠశాల చైర్మన్లు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి పట్టణములోని ఎర్రకేపురంలో గల మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, షణ్ముఖ, ప్రణీత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని సంజయ్ నగర్ లో గల మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలూరు వెంకట్రాముడు, విద్యా కమిటీ చైర్మన్ భైమూతక రమణ, వైస్ చైర్మన్ నూర్జహాన్, వార్డ్ కౌన్సిలర్ లోకేష్, హెచ్ఎం ఉమాపతి, టీచర్లు రామకృష్ణ నాయక్, హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ చెందమూరి నారాయణరెడ్డి హై స్కూల్ చైర్మన్ ఆవుల పోతిరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం 21వ వార్డులో గల నెహ్రూ నగర్ మున్సిపల్ పాఠశాలలో అవార్డు కౌన్సిలర్ కత్తే ఆదిలక్ష్మి, వార్డ్ ఇంచార్జ్ కత్తే పెద్దన్నలు రాగి జావా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి, సచివాలయ సిబ్బంది, స్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అగళి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిన్నారులకు అందిస్తున్న రాగిజావ మంచి పౌష్టికాహారామని ఎంపిడిఓ నరేంద్ర కుమార్ తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం జగనన్న గోరుముద్ద పథకం కింద మంజూరైన రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. అయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టరన్నారు. . ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై చక్రదారి కో ఆప్షన్ సభ్యులు నాసిర్, సర్పంచ్ కృష్ణప్ప, నాయకులు సతీష్, బసవరాజు, వెంకటస్వామి, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు పోషకాహార లోపం వలన ఏర్పడుతున్న దుష్ఫలితాలను అరికట్టడానికి మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా రాగి జావా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ కౌన్సిలర్ సద్దాం, మండల అగ్రి చైర్మన్ కొండలరాయుడు, మండ్లి సర్పంచ్ కిష్టప్ప మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సహ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అరటి రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత మూడు రోజుల నుంచి కురిసిన అకాల వర్షం వల్ల నష్టపోయిన అరటి పంట రైతులకు తక్షణమే రెండు లక్షల రూపాయలు, అదేవిధంగా వరి, మొక్కజొన్న రైతులకు 50 వేల రూపాయలు, మామిడి పంట రైతులకు తగిన మొత్తములో ప్రభుత్వము నష్టపరిహారం చెల్లిస్తూ వెంటనే ఆదుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం ఏకపాదం పల్లికి చెందిన ఆకుల శ్రీనివాసులు, చంద్రశేఖర్, రామాపురం గ్రామానికి చెందిన అల్లు చలపతి, గంతి సురేష్, కె. చలపతి, అల్లు రామాంజనేయులు, బత్తలపల్లి మండలంలోని అనంతసాగరం గ్రామానికి చెందిన సాకే ఈశ్వరయ్య, లింగారెడ్డిపల్లికి చెందిన ఓబుల నాయుడు, సింగనమల నియోజకవర్గం నార్పల మండలానికి చెందిన మాజీ డీలర్ ఎర్రి దిమ్మ, వెంకట నారాయణ రెడ్డి, వీరందరికీ అరటి తోటలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతగా పని చేయండి

ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు

పది రోజులలోపు లబ్ధిదారులందరికీ బిల్లులు ఇవ్వాలి

జగనన్న కాలనీలపై ఎమ్మెల్యే మాలగుండ్ల సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-గోరంట్ల: గృహ నిర్మాణ శాఖ సిబ్బంది మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతగా పనిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న లేవట్ల లో గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేయాలని పెనుకొండ శాసనసభ్యులు, శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాల గుండ్ల శంకర నారాయణ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం గోరంట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ కార్యదర్శిలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ ప్రజాప్రతినిధులతో, మండల పరిషత్ రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అయితే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారులకు సంబంధించిన బిల్లులు అప్లోడ్ చేయడం మరియు చిన్న చిన్న సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని లబ్ధిదారులను హౌసింగ్ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఇద్దరు ముగ్గురు ప్రతిబిల్లుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ప్రజా ప్రతినిధులు కూడా ఎమ్మెల్యేకు వివిధ సమస్యలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యంపై హౌసింగ్ సిబ్బంది నిర్లక్ష్యంపై వివరించారు. దీంతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎవరి మాట వినడం లేదని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. పది రోజులలోపు మండలంలోని హౌసింగ్ సమస్యలను పరిష్కరించాలని హెచ్చరించారు. మండలంలో 2721 గృహాలు మంజూరయ్యాయని 128 ప్రారంభం కాలేదని 415 ఇల్లు ఇంకా ప్రారంభం కాలేదని, 796 పునాదులలోనే ఉన్నాయన్నారు. రూమ్ ఫ్లేవర్ లో 361, ప్రూఫ్ కాస్ట్ 256, 741 గృహాలు పూర్తి అయ్యాయని హౌసింగ్ డిఈ నాగరాజు ఎమ్మెల్యేకు వివరించారు. తాహసిల్దార్ రంగనాయకులు, ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా, హౌసింగ్ బి నాగరాజు బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరిని ఫాలోఅప్ చేయడంతో పాటు గృహ నిర్మాణాలను 10 రోజులలో పూర్తి అయ్యేందుకు చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు, ఈ సమావేశంలో ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, అగ్రి చేర్మెన్ పోతుల రామకృష్ణారెడ్డి, తోపాటు సర్పంచులు సరోజ నాగే నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ప్రభాకర్ రావు, అశ్వర్థరెడ్డి, నర్సిరెడ్డి, వాసుదేవ నాయక్, బుల్లెట్ బాబు, ఆంజనేయులు, ఆది, శ్రీరాములు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేటి నుండి మేడాపురంలో ఉత్సవాలు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని మేడాపురం గ్రామంలో ప్రతి ఏడాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజులపాటు లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగా గ్రామంలోని దళితవాడలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాన్ని సుందరంగా అలంకరిస్తారు. మంగళవారం అర్థరాత్రి తరువాత రాత్రి దళిత యువకులు పూజారి భక్తులతో గోవింద నామ స్వరం తో గ్రామ సమీపానగల గుట్టలోన గుహల్లో స్వాముల వారి గిరిజలను గవి నుండి బయటికి తీసుకువస్తారు. అనంతరం పులకపవేదిక మీద పురోహితులు వేద మంత్రోచ్చారణ లతో స్వామి వారి గిరిగెలను శుద్ధ జలంతో శుద్ధిచేసి ఆభరణాల తోఅలంకరించి స్వామివారిని పూజారి తల పైన ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్తారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు భక్తులు స్వామివారి ముందు మోకరిల్లడం జరుగుతుంది. స్వామివారి ఊరేగింపు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు బుధవారం తెల్లవారు జామున సూర్యోదయానికి ముందు స్వామి వారు ఊరేగింపుతో ఆలయ ప్రవేశం గావిస్తారు. అనంతరం ఆలయం చుట్టూ గ్రామంలో పన్నేరపు బండ్లను తిప్పడం జరుగుతుంది. అనంతరం ఓబులేసు స్వామి పంజు సేవ కార్యక్రమాన్ని గ్రామ ప్రధాన వీధుల గుండా నిర్వహిస్తారు. పం జు సేవ కార్యక్రమం నిర్వహిస్తారు. గురువారం స్వామివారికి మారు పూజ నిర్వహించి జాతరను జ జరుగుతుంది. శుక్రవారం తెల్లవారుజామునని స్వామివారి గిరిజలను యథా ప్రకారం గవిలోకి తరలించడం జరుగుతుంది.